ప్రజాశక్తి

ఆదివారం 21 ఏప్రిల్ 2024 8 పేజీలు

తిరుపతి చిత్తూరు





శ్రీకాళహస్తిలో వైసిపి అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్

పి.మురళి నామినేషన్‌కు హాజరైన సిపిఎం, సిపిఐ అగ్రనేతలు

కుప్పంలో నారా భువనేశ్వరి నేతృత్వంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

స్వచ్ఛమైన.. సురక్షితమైన చిత్తూరు లక్ష్యం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

వార్త సెంటర్‌స్ప్రెడ్ 5లో

నామినేషన్ల జోష్

చిత్తూరు జిల్లాలో 1+8
తిరుపతి జిల్లాలో 3+17

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఇండియా వేదిక అభ్యర్థిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి నామినేషన్ కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. బైరాగిపట్టెడ పార్కు నుంచి ఎయిర్‌బైపాస్, అన్నమయ్య కూడలి వరకూ ప్రదర్శన సాగింది. ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, తిరుపతి, చిత్తూరు కళాకారులు గుర్రప్ప, నాగరాజు, కాళయ్య, సూరి ఆలపించిన విప్లవగేయాలు, ఆటపాట ఆకట్టుకుంది. వాయిద్యాల నడుమ, బాణసంచా పేల్చుతూ ప్రదర్శన చూడటానికి నగరవాసులకు రెండు కళ్లు చాలలేదు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాగంటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కష్టజీవుల తలలో నాలుకగా ఉంటూ, నిత్యం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే పి.మురళిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కనీసం తిరుపతి వీధుల గురించి తెలియనివారు కావాలో, శ్రమజీవుల పక్షాన నిలబడే 2లో

చిత్తూరు జిల్లా పార్లమెంట్

వైసిపి	టిడిపి	కాంగ్రెస్	ఇతరులు
–	–	–	1
చిత్తూరు జిల్లా అసెంబ్లీ			
1	1	1	5
తిరుపతి జిల్లా పార్లమెంట్			
2	–	1	–
తిరుపతి జిల్లా అసెంబ్లీ			
3	6	2	6

సిలికాన్ పరిశ్రమలు తెస్తా

ప్రతి ఇంట్లో ఫైనాన్స్ మినిష్టర్ ఆడబిడ్డలే ఉండాలి
మహిళల ముఖాముఖిలో 74వ పుట్టినరోజు వేడుకలు

2లో

పుట్టినరోజు... పుట్టిన పాపాయితో

విద్యుత్ కార్యాలయ గేట్లు వేసి ధర్నా

రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు

ప్రజాశక్తి -తొట్టంబేడు

గత రెండు నెలలుగా విద్యుత్ సమస్య నెలకొన్నదని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోయారు. తొట్టంబేడు ఏఈకి, ఏడికి సమస్యను పలుమార్లు వినిపించుకున్న పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు శనివారం విద్యుత్ కార్యాలయానికి గేట్లు వేసి శ్రీకాళహస్తి-తడ ప్రధాన రోడ్డు మార్గంలో బైఠాయించారు. రెండు నెలలుగా లో వాల్టేజ్ తో నానా అవస్థలు పడుతున్నామన్నారు. రైస్ మిల్లు ఓనర్లు సమస్య ఉందని చెప్పిన వెంటనే పరిష్కరిస్తున్న అధికారులు, తమ గ్రామం వైపు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. రోడ్డుపై ట్రాఫిక్ ఎక్కువ అవ్వడంతో టూటౌన్ సిఐ రారాజు సంఘటన స్థలానికి చేరుకుని కరెంటు అధికారుల్ని పిలిపించి గ్రామస్తులతో మాట్లాడి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గ్రామస్తులకు సర్దిచెబుతున్న పోలీసులు

శ్రీవారి సేవలో వీవీఎస్ లక్ష్మణ్

ప్రజాశక్తి -తిరుమల

భారత మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. శనివారం వేకువ జామున సుప్రభాతం, తోమాల సేవలో భారత మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వివిఎస్ లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆ తరువాత వారికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల అఖిలాండం వద్ద బేడి ఆంజనేయ స్వామిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

ఉపాధి హామీ రోజుకు రూ.300 ఇస్తాం

పీడీ సివి శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి - ఏర్పేడు

ఉపాధి హామీ రోజు వేతనం రూ.300 పెరిగిందని, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ద్వామా పీడీ సివి శ్రీనివాస ప్రసాద్ చెప్పారు. ఏర్పేడు మండలంలోని కందాడు పంచాయతీలో జరుగుతున్న ఇంకుడుగుంతల పూడిక తీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఆయన పరిశీలించిన చోటే కూలీలకు ఎటువంటి నీడా లేకపోవడం గమనార్హం. అనంతరం కూలీలతో మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందు వల్ల ఉదయం 5.30 గంటలకే పని మొదలు పెట్టి కొలతల ప్రకారం పనిచేసి 10 గంటలకల్లా ఇళ్లకు వెళ్లవచ్చని, పని వద్ద తాగునీరు, నీడ, గ్రామంలోని ఎఎన్ఎం సహకారంతో ఒఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టి ఏర్పాటు చేయాలని సూచించారు. పొలాల్లో ఇంకుడుగుంతలు తవ్వి వర్షపునీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సాగు చేస్తున్న పండ్ల తోటలను తనిఖీ చేసి రైతులతో మాట్లాడుతూ వేసవిలో నీటి తడులు క్రమం తప్పకుండా అందివ్వాలని సూచించారు. నిమ్మ చెట్లు, జీడి మామిడి, 2లో

ఉపాధి పీడీ పరిశీలించే చోటే నీడ కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి హామీ రోజుకు రూ.300 ఇస్తాం

మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకానికి ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు కింద మూడు సంవత్సరాల పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం కల్పిస్తామన్నారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధనపు కార్యాక్రమాధికారి అవిలాల దేవరి, సీడీసిఎల్ ఆర్సి చంద్రశేఖర్ రాజు, జూనియర్ ఇంజనీర్ పాంజాడ బాలాజి రావ్, టెక్నికల్ అసిస్టెంట్ పట్టాభి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మునేయ్య పాల్గొన్నారు.

నామినేషన్ల జోష్

ఇండియా కూటమి అభ్యర్థి మురళి కావాలో తిరుపతివాసులే నిర్ణయించుకోవాలన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి ఏ పార్టీకి ఓటు వేసినా మోడీకి వేసినట్లేనన్నారు. అనంతరం అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితిసింగ్‌కు నామినేషన్‌పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, తిరుపతి నగర కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకష్ణ, రామచంద్రయ్య, సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నాయకులు కందారపు మురళి, నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జయచంద్ర, మాధవ్, సాయి లక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఎంపి బిఎస్‌పి అభ్యర్థిగా రిటైర్డ్ జడ్జి గుర్రప్ప

తిరుపతి పార్లమెంటు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అభ్యర్థిగా రిట్కెర్డ్ జడ్జి, ఆ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ పెనుమూరు గుర్రప్ప శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు బిఎస్‌పి తిరుపతి జిల్లా అధ్యక్షులు పేరాల జయచంద్ర, తిరుపతి అసెంబ్లీ అధ్యక్షులు కె.వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు ఎం.నాగరాజు, మహేష్ వున్నారు. నామినేషన్ దాఖలు చేయానికి బయలుదేరే ముందు ఇంట్లో జ్యోతిబాపూలే, అంబేద్కర్, కాన్షీరామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1989లోనూ తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి బిఎస్‌పి అభ్యర్థిగా పోటీ చేశానని గుర్తు చేశారు.

విబేధాలు వీడి బావతో వచ్చిన ఎస్ఎస్ఆర్

శ్రీకాళహస్తిలో.. అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి జననీరాజనాల నడుమ శనివారం నామినేషన్‌ను అట్టహాసంగా వేశారు. ముందుగా శ్రీరామనగర్ కాలనీలోని విజయ గణపతి ఆలయం నుంచి బీపీ అగ్రహారం వరకూ అభిమానులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులును వెనక కూర్చోబెట్టుకుని తానే స్వయంగా స్కూటీని నడుపుకుంటూ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి నామినేషన్ దాఖలు ప్రక్రియలో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఇన్నాళ్లూ ఎడమొహం పెడమొహంగా ఉన్న ఆయన బామ్మర్ది సామాను శ్రీధర్‌రెడ్డి తన అక్క బియ్యపు శ్రీవాణిరెడ్డితో కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి విచ్చేశారు. శ్రీవాణిరెడ్డితో నామినేషన్ దాఖలు చేయించారు. ఇన్నాళ్లూ మధుసూదన్‌రెడ్డికి, సామాను శ్రీధర్‌రెడ్డికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉండేవి. ఎంతైనా బావ బామ్మర్దులు కదా, నామినేషన్ల సందర్భంగా అలా కలిసిపోయారన్నమాట.

గూడూరుకు సిలికాన్ పరిశ్రమలు తెస్తా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, గూడూరు టౌన్, సత్యవేడు

'గూడూరు నెల్లూరు జిల్లాలోనే ఉండాలని మీరు అడిగారు.. మీరు కోరుకున్నట్లే తప్పకుండా చేస్తా... గూడూరు పరిసర మండలాల్లో సిలికాన్ విస్తారంగా ఉంది.. ఇప్పటి పాలకులు సిలికాన్‌ను ఎలా దోచుకుందామా అని చూస్తున్నారు. నా ఆలోచనైతే సిలికాన్ ఆధారిత పరిశ్రమలు తెచ్చి ఇక్కడ యువతకు ఉపాధి చూపాలని అనుకుంటున్నా' అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల వాగ్దానమిచ్చారు. రాబోయే రోజుల్లో రిజర్వేషన్లు వస్తాయని, అపుడు దేశంలో ఎంపి, ఎంఎల్ఎ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, అపుడు ఆడబిడ్డలకు రిజర్వేషన్లు అమలవుతాయని, ఇది అమలు చేసే పార్టీ ఎన్డియేనని అన్నారు. కేంద్రంలో ఫైనాన్స్ మినిస్టర్‌గా నిర్మలా సీతారామన్ ఉన్నారని, ప్రతి ఇంట్లో ఫైనాన్స్ మినిస్టర్ ఆడబిడ్డలే ఉండాలని, రాష్ట్రంలో పేదరికం లేని సమాజం చూడాలనేది తన కోరికని అన్నారు. గూడూరు పట్టణంలోని సిఆర్ రెడ్డి కల్యాణ మండపంలో 'ప్రజాగళం'లో భాగంగా ఆడబిడ్డలతో ముఖాముఖి నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వరప్రసాద్, గూడూరు టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్‌ల సమక్షంలో 75వ పుట్టినరోజు వేడుకను నారా చంద్రబాబునాయుడు కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా హ్యాపీబర్త్‌డే బాబు అంటూ సభికులు ప్లకార్డులు ప్రదర్శించారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎంపిగా వరప్రసాద్‌ను, ఎంఎల్ఎగా సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. తన పుట్టినరోజు ఆడబిడ్డల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వర్ణముఖిలో ఎక్కడికక్కడ చెక్‌డ్యామ్‌లు కట్టి, భూగర్భజలాలు పెంచి ఇసుక దోపిడీ జరగకుండా చూడాలన్నదే తన కోరికన్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా వందల వేల లారీల ఇసుక బకాసురులు ఉన్నారన్నారు. భవిష్యత్‌లో తన కోరిక ఒకటేనని, ప్రపంచంలోనే తెలుగుజాతిని నంబర్ 1గా తీర్చిదిద్దుతానన్నారు. జీరో పావర్టీ ఆంధ్రప్రదేశ్‌గా చేయాలనేది తన జీవితాశయమన్నారు. మహిళల్లో బ్రహ్మాండమైన చైతన్యం ఉందని, ఒకప్పుడు ఆడబిడ్డలు ఇంట్లోనుంచి బయటకు వచ్చేవారు కాదని, అదే సమయంలో అన్న నందమూరి తారక రామారావు

సత్యవేడు సభలో..

ఆడబిడ్డలను చదివించాలని మొట్టమొదటిసారిగా నిర్ణయించారన్నారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించి, ఆస్తిలో సమాన హక్కు కల్పించారన్నారు. ఆడవాళ్లు చదువుకోవడం వల్ల రివర్స్ కట్నం ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. 'మహాశక్తి' తిరుగులేని శక్తివంతులుగా చేసే బాధ్యతను టిడిపి తీసుకుంటుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎంఎల్ఎ అభ్యర్థి నెలవల విజయశ్రీ, పార్టీ నాయకులు పనబాక క్రిష్ణయ్య, కురుగొండ్ల రామక్రిష్ణ, వాకాటి నారాయణరెడ్డి, పాపారెడ్డి పురుషోత్తమరెడ్డి, తీగల చంద్రశేఖర్, వాటంబేడు శివకుమార్, సంధ్యారాణి, గంగాప్రసాద్, నెలవలసుబ్రమణ్యం, పరసారత్నం పాల్గొన్నారు. సాయంత్రం సత్యవేడు బహిరంగసభలో పాల్గొని రాత్రికి అక్కడే బస చేయనున్నారు.

ప్రతి ఇంట్లో సంపద సృష్టిస్తా

నీళ్లొస్తే సంపద పెరుగుతుందనడానికి శ్రీసిటీనే నిదర్శనం.. నా వల్ల ప్రతి ఇంట్లోనూ సంపద సృష్టి జరుగుతుంది. జగన్‌రెడ్డి తన ఇంట్లో సంపద సృష్టించుకున్నాడు. ఓటు వేసే ముందు బిడ్డల భవిష్యత్ తలచుకుని ఓటేయాలని నారా చంద్రబాబునాయుడు అన్నారు. సత్యవేడు ప్రజాగళం సభ టవర్‌క్లాక్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ సమరానికి సత్యవేడు తొడ కొడుతోందన్నారు. ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని, ప్రత్యేకంగా దళితుల్లో తిరుగుబాటు చూసి జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలయ్యిందన్నారు. ప్రశ్నిస్తే ఎంఎల్‌ఎగా పనికిరావని నెట్టేశారని, అలాంటి అరాచక శక్తులను ఎదురొడ్డిన నాయకుడు కోనేటి ఆదిమూలమని అన్నారు. తెలుగుదేశంలోనే జడ్‌పిటిసిగా, ఫ్లోర్‌లీడర్‌గా, జిల్లా పార్టీలో పనిచేశారన్నారు. పెత్తందారీ వ్యవస్థపై తిరుగుబాటు చేసి టిడిపిలో చేరారన్నారు. ఐఎఎస్ అధికారిగాపనిచేసిన వ్యక్తి అవమానాలు భరించలేక బిజెపిలో చేరారన్నారు. ఎన్‌డిఎ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న వీరిని గెలిపించాలన్నారు. ఇసుక, గ్రావెల్ మట్టిని 200 టిప్పర్లు పెట్టి చెన్నయ్‌లో అమ్ముకుంటున్నాడని, ఆకాశమే హద్దుగా ఇక్కడ ఓ పుడింగి దోచుకుంటున్నాడన్నారు. అటవీ భూముల్లో యూకలిప్టస్ చెట్లు పెంచితే, అక్కడ కూడా కమీషన్లు కొట్టేస్తున్నారన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లకు డాన్‌గా చిత్తూరు జిల్లాను మార్చారన్నారు. దళితుని చంపి డోర్ డెలివరీ చేసిన వానికి ఎంఎల్‌సిగా కొనసాగిస్తున్నావని, దళితునికి శిరోముండనం కేసులో జైలుశిక్ష పడిన వాడికి ఎంఎల్ఎ సీటిచ్చావని ఎద్దేవా చేశారు. వైసిపిని భూస్థాపితం చేసిన రోజే భవిష్యత్ ఉంటుందన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో 22 కేసులున్న వ్యక్తి ఇక్కడ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా ఉన్నారన్నారు. సత్యవేడు, వరదయ్యపాలెంలను నగర పంచాయతీలుగా చేసి ఆధునిక నగరాలుగా తయారు చేస్తానన్నారు. శ్రీసిటీలో 200 పరిశ్రమలున్నాయని, వాటిని పెంచడం పెద్ద కష్టం కాదని, తెలుగుగంగ కాల్వను వెడల్పుచేస్తే కావలసినంత నీరు నిల్వ చేసుకోవచ్చన్నారు.

కుప్పంలో భువనేశ్వరి సమక్షంలో జన్మదిన వేడుకలు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు 74వ జన్మదిన వేడుకలు కుప్పం పిఇఎస్ మెడికల్ కాలేజీలో నారా భువనేశ్వరి బస కేంద్రంలో ఘనంగా జరిగాయి. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవినాయుడు, భువనేశ్వరి టీమ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గంలో తిరుపతి రూరల్ రఘునాథ్ రిసార్ట్స్‌లోనూ, రామచంద్రాపురం మండల కేంద్రంలోనూ, చంద్రగిరి ప్రధాన కూడలిలోనూ, అనుపల్లిలోనూ అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈశ్వర్‌రెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, మధునాయుడు, సల్మాన్‌రాజు పాల్గొన్నారు. దొరవారిసత్రంలో మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసనాయుడు కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశారు.

'ఈసీ' కోడ్ 'కొరడా'

31 మంది ఉద్యోగులపై చర్యలు

రూ.9 కోట్ల విలువైన మద్యం, నగదు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

జిల్లాలో ఎన్నికల వేడి ఊపందుకుంది. ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు వాడ వాడల విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ దూకుడు పెంచింది. కోడ్ కొరడాను ఝులిపిస్తుంది. ఇప్పటికే భారీగా మద్యం, నగదును స్వాధీనం చేసుకుంది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగుల్లో 31 మందిపై చర్యలకు ఉపక్రమించింది. ఎన్నికల ప్రలోభాలకు ఉపయోగిస్తున్నారని సుమారు 9కోట్ల రూపాయలకుపైగా వివిధ రకాల నగలు, పరికరాలు సీజ్ చేయడం గమనార్హం.

తిరుపతి జిల్లా వ్యాప్తంగా 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ స్థానంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా లోకసభ, రాష్ట్ర శాసనసభ సాదారణ ఎన్నికలు -2024 సందర్భంగా ఇప్పటి వరకు 30,861 అనధికర రాజకీయ ప్రకటనలను తొలగించింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఉల్లంఘించిన 31 మంది ఉద్యోగులపై చర్యలు తీసుకుంది. అందులో కాంట్రాక్టు ఉద్యోగులు 8 మందిని తొలగించి, ఒకరిపై కేసు నమోదు చేసింది, శాశ్వత ఉద్యోగులు 11 మంది చర్యల్లో బాగంగా 8 మందిని సస్పెండ్ చేసి, ఒకరిపై కేసు నమోదు చేసి, ముగ్గురుపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు సిపార్సు చేసింది. ఇతర ఉద్యోగులు 11 మందిని తొలగించింది. ఎన్నికల నియమవాళిని ఉల్లంఘించిన 28 మంది వాలంటర్లను విధుల నుంచి తొలగించింది. అక్రమంగా ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న కోటి 35 లక్షల 70వేల రూపాయలను, 45 లక్షల 10వేల రూపాయల విలువ చేసే 8159.11 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకుని, సీజ్ చేసింది. ఇప్పటి వరకు 5 కోట్ల 60 లక్షల 72 వేల రూపాయల విలువ చేసే 31,556.41 గ్రాముల బంగారు, వెండి, ఇతరాత్ర విలువైన వస్తువులను సీజ్ చేసింది. ఎన్నికల సందర్భంగా వివిద పార్టీలు ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్దం చేసిన కోటి 16 లక్షల 52వేల రూపాయల విలువ చేసే 4, 39,390 వస్తువులను స్వాధీన చేసుకుంది. ఇతరాత్ర వస్తువులు 87 లక్షల 2వేల రూపాయలు విలువ చేసే 12551 వస్తువులు స్వాధీనం, వీటి మొత్తం విలువ 954.48 లక్షల రూపాయలు. జిల్లా ఫిర్యాదుల కమిటీకి ఇప్పిటి వరకు 37 కేసులు (వాటి విలువ67.87 లక్షలు) అందులో 63.98 లక్ష రూపాయల విలువ గల 35 కేసులను పరిష్కరించారు. విఐజిఐఎల్ యాప్ ద్వారా 654 ఫిర్యాదులు అందితే 513 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నారు. రమారమి ఒక ఫిర్యాదుపై 30.12 నిమిషాల్లో చర్యలు చేపట్టారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి వార్తా పత్రికల్లో ప్రచురించిన వ్యతిరేక కథనాలకు సంబంధించి 268 కథనాలు గుర్తించి, వాటిపై చర్యలు తీసుకున్నారు. రాబోవు రోజుల్లో ఎన్నికల నిఘా నేత్రం మరింత విస్తృతం కానుంది. పార్టీలు, అభ్యర్థులు, తస్మత్ జాగ్రత్త...?

ఎంసిఎంసి కంట్రోల్ రూమ్ పరిశీలన

తిరుపతి టౌన్ : కలెక్టరేట్‌లోని ఎన్నికల ఎంసిఎంసి కంట్రోల్ రూమ్‌ను శుక్రవారం జిల్లాకు కేటాయించిన ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు విజి శేషాద్రి, మీను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా, ప్రింట్ మీడియా నందు వస్తున్న ప్రకటనలను, పెయిడ్ న్యూస్ లను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు అని ఆరా తీసి పలు సూచనలు చేశారు. మీడియా నోడల్ అధికారి, ఎంసిఎంసి మెంబర్ సెక్రటరీ బాల కొండయ్య వివరిస్తూ పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజు , డివిజినల్ పి.ఆర్.ఓ. ఈశ్వరమ్మ ఉన్నారు.

వ్యయ పరిశీలకుల సెల్ నెంబర్లివే..

జిల్లాలో వ్యయ పరిశీలకుల సెల్ నంబర్లను జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన ఫిర్యాదులను ఈ నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని తెలిపారు. వ్యయ పరిశీలకుల సెల్ నంబర్లు: తిరుపతి (ఎస్.సి) పార్లమెంటు నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ప్రదీప్ కుమార్ సెల్ నంబర్ 9032666742. చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు వ్యయ పరిశీలకులు విజి శేషాద్రి సెల్ నంబర్ : 6281870 157. గూడూరు ఎస్‌సి, సూళ్లూరుపేట ఎస్‌సి, వెంకటగిరి నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు మీను ఓలా సెల్ నంబర్: 9912340492 అని తెలిపారు. ఓటర్ హెల్ప్ లైన్ 1950, జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నంబర్ 08772236007 / 07382700300లి కి ఫోన్ చేసి సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

ఆర్ఓలు, ఏఆర్ఓ లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి

- చిత్తూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని చిత్తూరు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్ సమావేశంలో జెసి పి.శ్రీనివాసులు, డి ఆర్ఓ బి పుల్లయ్య లతో కలసి ఆర్ ఓ లు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన వివిధ రకాల నోడల్ ఆఫీసర్లు 2024 సార్వత్రిక ఎన్నికల్లో నిర్వహించాల్సిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్ ఓలు,ఏ ఆర్ ఓ లు పరిశీలించాలన్నారు. మే 13 జరిగే పోలింగ్ రోజు న సంబంధిత పోలింగ్ కేంద్రాల బయట బారికెడ్లు, శామియానా, తాగునీరు ఛైర్స్, వీల్ ఛైర్స్, ఛైర్స్, పోలింగ్ కేంద్రాల లోపల ఫర్నిచర్సు ఏర్పాటు చేయాలని సంబంధిత సెక్టోరియల్ ఆఫీసర్లను ఆదేశించారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే మహిళ ఉద్యోగులకు సంబంధిత పోలింగ్ కేంద్రం పరిధిలో న్యూట్రల్ గా ఉండే ఒకటి, రెండు గృహాలు వసతి, భోజన వసతి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఒక్క బస్సులో ఐదు పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రి సిబ్బంది వెళతారన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఫారం 1 పబ్లికేషన్స్ సర్టిఫికెట్ డిష్ప్ల చేయాలన్నారు. నియోజక వర్గానికి సంబంధించి ఈవియం లు భద్రపరచడానికి పోలీస్ అధికారులతో కలిసి పరిశీలిం చాలన్నారు. మే నెల 3, 4 తేదీలలో పిఓలు, ఏపీఓలు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లకు రెండో విడత శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈనెల 28న పిఓలు, ఏపీఓలు, ఓపిఓ లు ర్యాడమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు టీమ్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేసే పోలింగ్ మెటీరియల్ చెక్ లిస్ట్‌ను ఆర్ఓలు పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఐడి కార్డులు ప్రింటింగ్ చేయించాలన్నారు. మే నెల 5వ తేదీన ఆర్ ఓ లు, ఏఆర్వోలు, పిఓలు ఏపీఓలు ఓపిఓలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారని వచ్చే బుధవారం జిల్లా అధికారులకు, ఆర్ఓలకు పోస్టల్ బ్యాలెట్ పై విసి నిర్వహిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఫారం 12 ఈనెల 24వ తేదీ కల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారికి మీకు సంబంధించిన సిబ్బంది పూర్తి వివరాలు అందించాలన్నారు. చిత్తూరు జిల్లాలో 425 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వాటిలో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్, వీడియో కెమెరా లోపల బయట ఏర్పాటు చేస్తామన్నారు. మే నెల 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామగ్రి తీసుకొని వెళ్లే సిబ్బందితోపాటు వీడియో గ్రాఫర్ కూడా వెళ్లాలని, పోలింగ్ ముగిసిన అనంతరం బస్సు బయలుదేరి నుండి రిసెప్షన్ సెంటర్ కి వచ్చేవరకు వీడియో కవరేజ్ చేయించాలని ఆర్ ఓ లను ఆదేశించారు. ఎఫ్ ఎస్ టి,వి ఎస్ టి,ఎస్ ఎస్ టి టిమ్స్ 24 గంటలు షిఫ్ట్‌ల వారిగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతిదీ షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల పరిశీలకులకు అందించాల్సిన రిపోర్టును ప్రతిరోజూ పంపించాలని, ఎన్నికల పరిశీలకులు వారు అడిగే సమాచారాన్ని వెంటనే వారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం, పలమనేరు, పుంగనూరు, జి డి నెల్లూరు, పూతలపట్టు, నగరి ఆర్ ఓ లు, వివిధ రకాల టీమ్స్ నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిత్తూరు జిల్లా ఎన్నికల అధికారి షన్మోహన్

చింతా మోహన్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ కేంద్రమంత్రి, ఇండియా ఫోరమ్ తిరుపతి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చింతా మోహన్ శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి గతంలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరించారు. నేడు రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపి సాగిస్తున్న అసమర్ధ పాలనను ఎండ కట్టారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ గెలవాలని పిలుపునిచ్చారు. పంగూరు, చింతలపాలెం, రాజుల పాలెం, వేలవేడు, ముద్దుమూడి, ముచ్చివోలు, అక్కుర్తి, మేర్లపాక, ఏర్పేడు, సీతారాం పేట, అంజిమేడు, పాత వీరాపురం గ్రామాల్లో చింతా మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రచారం నిర్వహిస్తున్న చింతా మోహన్

వైసిపి అభ్యర్థి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -బుచ్చి నాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం బియన్ కండ్రిగ మండలం లో వైసిపీ యంఎల్ఎ అభ్యర్థి నూకతోటి రాజేష్ మండలంలోని గ్రామ పంచాయతీ లలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, యువత మహిళలు అందరూ కలిసి మూకమ్మడిగా ప్రతి పంచాయతీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలను వివరిస్తూ ఈసారి జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. రాజేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సత్యవేడులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం

ఒకరి అరెస్టు

ప్రజాశక్తి -సోమల: ముందస్తు సమాచారంతో శనివారం దాడిచేసి నారా సారాను పట్టుకోవడంతో పాటూ వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్ఐ వెంకటనరసింహులు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు..సోమల మండలం పేటూరు గ్రామానికి చెందిన ఎన్ రెడ్డప్ప నాటు సారా విక్రయిస్తున్నాడని తమకు సమాచారం అందిందన్నారు. సిబ్బంది వెళ్లి దాడి చేయగా 18 లీటర్ల నాటు సారా కడిగి ఉండగా అరెస్టు చేసి నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న లారీ

మహిళ మృతి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మునికుమారి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: బైక్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన పెళ్లకూరు మండలంలో శనివారం చోటు చేసుకుంది. నాయుడుపేట మండలం జువ్వల పాలెం గ్రామానికి చెందిన సుందర రామయ్య (50) శ్రీకాళహస్తి దేవాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆర్టీసీ కండక్టర్‌గా పని చేస్తున్న తన భార్య ముని కుమారి(48)తో కలిసి ద్విచక్ర వాహనంపై శ్రీకాళహస్తి వైపు వెళుతున్న సమయంలో చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద వెనుకనే వస్తున్న లిక్విడ్ కార్బన్‌డైయాక్సైడ్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. గాయాలు పాలైన సుందరరామయ్యను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ముని కుమారి మృతదేహానికి నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ముని కుమారికి భాగ్యశ్రీ(22) తనూష్ (15) పిల్లలు ఉన్నారు. పెళ్లకూరు మండల ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌టిసి బస్సు ఎక్కుతూ..

వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: ఆర్టీసీ బస్సు ఎక్కుతూ జారిపడి వృద్ధురాలికి గాయాలైన సంఘటన శనివారం చౌడేపల్లి లో చోటు చేసుకుంది. బాధితురాలి కథనం మేరకు.. మండలంలోని హామీలగుంట పంచాయతీ రామయ్య గట్లు యానాదిపాలెంకు చెందిన నాగమ్మ (68) చౌడేపల్లి కి వచ్చేందుకు రామయ్య గట్లు స్టేజి వద్దకు వచ్చింది. తిరుపతి నుంచి వస్తున్న ఏపీ 03 టి సి 8095 నెంబరు గల ఆర్టీసీ బస్సును వృద్ధురాలు ఆపింది. ఆమె బస్సు ఎక్కుతూ ఉండగా కాలు జారి కింద పడింది. ఈ ప్రమాదంలో నాగమ్మ కాలు విరిగింది. ఆర్టీసీ సిబ్బంది స్థానికంగా గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే వృద్ధురాలికి గాయాలైనట్లు ప్రయాణికులు తెలిపారు.

ఘనంగా చంద్రబాబు జన్మదినం

ప్రజాశక్తి -తవణంపల్లి : పూతలపట్టు నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పూతలపట్టు టిడిపి కూటమి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు చంద్రబాబు జన్మదిన వేడుకలు చేసుకున్నారు. తవణంపల్లె మండల జోన్ నాయకులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ సమక్షంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిపారు. 75 కేజీల కేకును కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో అన్నా ఫ్యామిలీ

తిరుపతి(మంగళం): జీవకోన, రాజీవ్ నగర్, కొర్లగుంట ప్రాంతంలో అత్యంత ప్రజాదరణ కలిగిన అన్నా కుటుంబ సభ్యులు అన్నా రామచంద్రయ్య, ఆయన కుమార్తెలు అన్నా సంధ్య, అనిత, తమ్ముడు అన్నా రామకృష్ణ యాదవ్, ఆయన సతీమణి మాజీ సర్పంచి మల్లీశ్వరి వందల సంఖ్యలో అన్నా అనుచరులు శనివారం గూడూరు నియోజకవర్గంలో ప్రచారానికి హాజరైన టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. అన్నా కుటుంబ సభ్యులు టిడిపిలో చేరడం వైసిపికి పెద్ద దెబ్బనే చెప్పాలి. పార్టీలో చేరిన అన్నా కుటుంబ సభ్యులకు చంద్రబాబు నాయుడు కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE::TIRUPATI
I.A.NO. 102 OF 2022
O.S.NO.63 OF 2010

Mabbu Ravisankar Reddy
...Petitioner/Defendant No.1
V/s
Canjivaram Krupakar Reddy and others
...Respondents

Substituted service of notice to the Respondent No.2

To
R2
K.Shanmuga Reddy, S/o Late K.Venkatrama Reddy, residing at D.No.8-138, TUDA Layout, Sree Nagar Colony, R.C.Road, Tirupati, Chittoor District
Sir/Madam,

Please take notice that the above Petition filed by the petitioner/defendant no.1 and the same stands posted to 26.04.2024 for your appearance at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.

/by order of court/
Sd/-T.Krishna Seshu
A.Madhavi
Advocates for Petitioner/Defendant No.1

IN THE COURT OF V ADDITIONAL DISTRICT JUDGE:: TIRUPATI
I.A.No. 101 OF 2022
O.S.NO. 63 OF 2010

Mabbu Ravisankar Reddy
Petitioner/Defendant No.1
Vs.
Canjivaram Krupakar Reddy and others
Respondents

Substituted service of notice to the Respondent No.2

To
R2 K.Shanmuga Reddy, S/o Late K.Venkatrama Reddy, residing at D.No.8-138, TUDA Layout, Sree Nagar Colony, R.C.Road, Tirupati, Chittoor District
Sir/Madam,

Please take notice that the above Petition filed by the petitioner/defendant no.1 and the same stands posted to 26.04.2024 for your appearance at 10.30 a.m., before the above court, and if you fail to appear in person or through pleader the matter will be decided exparte.

/by order of court/
Sd/-T.Krishna Seshu
A.Madhavi
Advocates for Petitioner/Defendant No.1

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE::KUPPAM
O.S. No. 107 of 2017

Between:
L. Subramanyam Reddy died by L.Rs and others. **... Plaintiff**
And:
S. Chinna Venkatesu and others
... Defendants

Summons to 6th Defendant

Smt. Smitha wife of Chinna @ Sandeep, Chinnagolla palli village, Gudipalli post and mandal

The Plaintiff has filed a suit for permanent injunction and impleaded you. you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit, on **23/04/2024 at 10.30** o'clock, to answer the claim; and as the day fixed for your appearance is appointed for the final disposal of the suit. In default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

// By order of Court //
K. UDAYA KUMAR,
Advocate, Kuppam -517425, A.P.,
Ph: 9440449496

జనరల్ నోటీస్
మహారాజశ్రీ పదవ అదనపు జిల్లా జడ్డివారికోర్టు::తిరుపతి
G.O.P.No.94/2024

ఆర్.చంద్రశేఖర్ నాయుడు
ఆర్.రేవతి
ఆర్.మంజుష Rep.by her parents/Natural Guardian petitioners 1 & 2
.... పిటిషనర్స్
వర్సస్
Nill **...రెస్పాండెంట్**

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! పై కనిన దావాలో మైనర్ బాలిక అయిన ఆర్.మంజుష తల్లి తండ్రులైన ఆర్.చంద్రశేఖర్ నాయుడు మరియు ఆర్.రేవతిలు గార్డియన్‌గా వుంటున్నారు. ఆర్.మంజుషకి అవ్వ, తాతలైన ఆర్.నారాయణస్వామి నాయుడు, ఆర్.నారా యణమ్మ వారి నుండి వీలునామా ద్వారా క్రింది షెడ్యూల్ దాఖల స్థిరాస్థి సంక్రమించినది.

మైనర్ బాలిక అయిన ఆర్.మంజుష చదువుకు మరియు ఆమె బాగోగులు చూచుకొనుటకు గార్డియన్స్‌కు స్తోమత లేనందున మైనర్ బాలికకు సంబంధించిన స్థిరాస్తిని ఇతరులకు విక్రయించి వచ్చు ధనముతో ఆమె చదువు మరియు బాగోగులు చూచుకొనుటకు నిశ్చయించుకున్నారు. ఈ విషయము గూర్చి ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు వున్న యెడల 07.05.2024వ తేది ఉ॥10:30 ని॥లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును.

షెడ్యూల్

Tirupati District, Sri Balaji Registration District Tirupati Sub - District Ramachandrapuram Mandal Kammapalli Village Accounts, Land in S.No.67/5 on extent A.C.0.50 Cents

Rayapati Gajendra B.Com.,B.L.,
P.Sujatha M.A.,L.L.M.,
DVL Dillibabu, B.Com., L.L.B.,
Advocates, Tirupati

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
ఆదివారం 21 ఏప్రిల్ 2024

సార్వత్రిక రణభేరి

ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి..

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

ప్రజాశక్తి -గూడూరు టౌన్: ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇచ్చే అభివృద్ధి చేసి చూపిస్తానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. శనివారం పట్టణంలోని తిలక్‌నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాస్మోపాలిటిన్ క్లబ్‌లో జరిగిన గూడూరు నియోజకవర్గ ప్రవేటు విద్యాసంస్థల ఆత్మీయ సమావేవంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మురళీధర్‌ను వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది, నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మురళీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కావాలన్నదే తన ఆకాంక్ష అని, ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు యామిని, నాయకులు మల్లు విజయ కుమార్‌రెడ్డి, నాగులు, మహేంద్ర, సురేష్‌రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, బాల క్రిష్ణంరాజు, చంద్ర, దశరథరామి రెడ్డి, రూపవతి, నవకోటి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా వైసిపి భారీ ర్యాలీ

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి నియోజకవర్గ అభివృద్ధికి తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమికి ఓట్లేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రజలను కోరారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అక్రమాలకు కేంద్రంగా మారిందని ఆయన ఆరోపించారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం 21, 22 డివిజనల్లలో సాయంత్రం 19,20 డివిజన్లలో టిడిపి క్లస్టర్ ఇన్చార్జీ సూరా సుధాకర్‌రెడ్డి నేతత్వంలో జరిగింది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఎస్వీ నగర్‌లో ఆరణి శ్రీనివాసులు కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు తినిపించారు. ఆధ్యాత్మిక నగరంగానే కాకుండా చదవుల నగరంగా ఉన్న తిరుపతిని ఉపాధి కల్పనా కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తండ్రీ కొడుకులైన భూమన కరుణాకర్‌రెడ్డి, అభినయ్ రెడ్డిలు సొంత ఆస్తులను పెంచుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న పోరులో న్యాయం వైపు ఉన్న ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. టిడిపి నేతలు కోడూరు బాలసుబ్రమణ్యం, ఆర్సీ మునికష్ణ, చినబాబు, పాటకం వెంకటేష్, మహేష్ యాదవ్, జనసేన నాయకులు లక్ష్మీపతి రాయల్, ఆకేపాటి సుభాషిణి పాల్గొన్నారు.

ప్రజల అజెండా కావాలి

సిపిఎం ఎన్నికల ప్రణాళిక విడుదల

జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో ఏక కాలంలో అసెంబ్లీకి పార్లమెంట్‌కి మే13న ఎన్నికల జరుగుతున్నాయి. ఈ ఎన్నికలలో ప్రజల అజెండా ముందుకు రావాలి. పదేళ్ల బిజెపి పాలనలో రాష్ట్రానికి హాని తప్ప మేలు జరగలేదు. ఐదేళ్ల టిడిపి మరో ఐదేళ వైసిపి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. పైగా ప్రజలపై భారాలు వేశారు. అధిక ధరలు, నిరుద్యోగం, విద్యా, వైద్యం, భూమి, ఉపాధి కనీస వేతనాలు కరువు వంటి సమస్యను ప్రజలను పీడిస్తున్నాయి అందుచేత జనం ముందుకు ప్రజల అజెండాతో సిపిఎం ముందుకు వస్తున్నది.

ఈఎన్నికలలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్‌తో సీట్లు సర్దుబాటు చేసుకుని ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్నాయి. జిల్లాలో కూడా జిల్లా సమస్యలపై అజెండాగా ఉండాలని ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని శనివారం చిత్తూరులో సిపిఎం ఎన్నికల ప్రణాళికను సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన తర్వాత ఈ పదిఏళ్ళ నుంచి కేంద్రంలోని బిజెపి అధికారంలో ఉందని, ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తూనే ఉందన్నారు. ఆదాని అంబానీ వంటి బడా కార్పొరేట్లకు దేశ సంపదని దోచిపెడుతూ మరో పక్క ప్రజల మీద భారాలను మోపుతూ నడ్డి విరుస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల బండారంతో కార్పొరేట్ బిజెపి అవినీతి బట్టబయలైందని, బిజెపి ప్రభుత్వం తన తప్పుడు విధానాలను ప్రశ్నిస్తున్న పార్టీల నేతలు మేధావులు హక్కులను ఉద్యమ నేతలను పాత్రికేయులను విచారణ లేకుండా జైలు పాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన వాటానుసైతం మోడీ ప్రభుత్వం ఎగ్గొట్టిందని, రాష్ట్రాల ప్రజలు పరిధిలో ఉండే విద్యుత్తు, విద్య వ్యవసాయం తదితర అంశాలపై కేంద్రమే ఏకపక్షంగా చట్టాలు చేస్తూ అమలుకు ఆదేశిస్తున్నదని తెలిపారు. వైసిపి ప్రభుత్వం కేంద్ర ఆదేశాలను అమలు చేస్తూ ప్రజల మీద భారాల మోపుతున్నారని అన్నారు. ఢిల్లీలో పెద్ద ఎత్తున రైతులు ఆందోళన చేసిన అనేక రకాలగా దమనకాండ చేసిందని, ఈ దమనకాండను వైసీపీ టిడిపి పార్టీలు ఖండించకుండా రాష్ట్రంలోని రైతన్నల ఓట్లు అడిగే హక్కు వీరికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. అంబేద్కర్, పూలేల పట్ల నక్క వినయం ప్రదర్శిస్తూ ఆ మహనీయుల ఆశయాలైన సామాజిక న్యాయానికి తూట్లు పొడవడంలో మోడీ ప్రభుత్వం తలమనుకులైందని, ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించి రిజర్వేషన్ లకు ఎసరుపెట్టిందని, అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి అన్నదమ్ముల్ల మెలగడమే భిన్నత్వంలో ఏకత్వం కానీ మైనార్టీల పట్ల విద్వేషాన్ని రెచ్చగొట్టి వివక్ష కూడా బిజెపి ప్రభుత్వం ప్రదర్శిస్తుందన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీకి ఒక సీటు కూడా ఇవ్వకుండా ప్రజలు తిరస్కరించారు రాష్ట్రానికి నిధులు విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర అభివద్ధికి ఆటంకం కల్పిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం ప్రజలంతా ఒక్కటిగా ఆలోచించి అవకాశవాదులకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జిల్లాలో సిపిఎం బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం నాయకులు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

సిపిఎం ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

అభివృద్ధి చేసి చూపిస్తా : రామ్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి మున్సిపాలిటీలో 1, 2వార్డులో రోడ్ షోలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే వెంకటగిరి నియోజకవర్గంలో అభివద్ధి అంటే ఈ ఐదు సంవత్సరాలు చూపిస్తానని అన్నారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి రాజ్యలక్ష్మమ్మ ఏవిధంగా ఆదరించి ఆశీర్వదించినారో అదేవిధంగా తనని కూడా ఆశీర్వదించాలని ప్రజలు కోరారు. వచ్చిన ఒక సంవత్సరంలోనే సాధ్యమైన అభివద్ధి పనులన్నీ చేశానని, అందులో భాగంగానే ప్రతి సచివాలయానికి రూ.50లక్షలు తీసుకువచ్చానని చెప్పారు. ప్రతి గడపకు గడపకు తిరిగానని సమస్యలన్నీ తన దృష్టిలో ఉన్నాయని ప్రజలు తనకు ఓ అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రజాసమస్యలన్నింటినీ పరిష్కరించి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

కళత్తూరు ప్రతిభా గాంధీ నామినేషన్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గానికి మూడవరోజు శనివారం ఇద్దరు అభ్యర్థుల్లో ఒకరు రెండు సీట్లు మరొకరు ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ తెలిపారు. వారిలో పుత్తూరు టౌన్ ఎస్‌బిఐ కాలనీకి చెందిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కలవత్తూరు ప్రతిభాగాంధీ వేర్వేరు ప్రపోజర్‌తో రెండు సీట్లు నామినేషన్ చిత్తూరు నగరం రెడ్డిగుంట రాఘవరెడ్డి కాలనీకి చెందిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రత్నవేలు గాంధీ తరఫున నామినేషన్ ప్రపోజర్ ముని కష్ణయ్య ఒక సెట్టు నామినేషన్ పారాన్ని అందజేశారని చెప్పారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి, ఏపీడి గంగాభవాని, ఎన్నికల డిటి విజయ్ కష్ణ, డీటీ తులసీరామ్ ఉన్నారు.

మల్లికార్జున నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నెం మల్లికార్జున్ శనివారం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్‌కి నామినేషన్ పత్రాలను అందచేశారు.

టిడిపి, జనసేనలో చేరికలు

ప్రజాశక్తి- పలమనేరు: నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలం మాజీ ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఏకె.మూర్తి, ఎస్‌కెఎఫ్ మండి యజమాని ఫిరోజ్‌లు మాజీ మంత్రి అమరనాథరెడ్డి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీకి కండువాలు కప్పి అమరనాథరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాజాపీర్, నాగరాజు, కృష్ణమూర్తి ఉన్నారు.

గంగవరం: మండలానికి చెందిన పలువురు వైసిపి నేతలు శనివారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి, జనసేన తీర్థం పుచ్చుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర గౌడ్ ఆధ్వర్యంలో కలగటూరు పంచాయతీకి చెందిన ఎన్.వెంకటేష్, మధు, భాస్కర్, లక్ష్మీనారాయణ, దొరబాబు, మారుతి, లోకేష్, హరీష్, నాగరాజు, భాను ప్రకాష్, జావీద్ బాష, దౌలత్ బాష, బావాజాన్, బాలాజీ రెడ్డి, నాగరాజ రెడ్డి, జయశంకర్, వి.నాగరాజు, సురేష్ పార్టీలోచేరారు. అలాగే జనసేన నియోజకవర్గ నాయకులు దిలీప్ ఆధ్వర్యంలో మనోజ్, మహేష్, చలపతి, మనోహర్, రెడ్డప్ప, శివమణి, రాజకుమార్ జనసేనలో చేరారు. కల్లుపల్లి పంచాయతీలోని మిట్టూరుకు చెందిన పలువురు వైసిపి నుంచి టిడిపిలో శనివారం చేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి సమక్షంలో సుధా, సుమా, మురళి, వినోద్, తేజు, చిన్నబ్బ, పెద్దబ్బ, లక్ష్మయ్య, వెంకటప్ప, తదితరులు వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

తిరుపతి నగరంలో సిపిఐ మురళి నామినేషన్‌కు ర్యాలీగా వెళ్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా

మూడవ రోజు 9 నామినేషన్ల దాఖలు

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి జిల్లాలో మూడవ రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా పూర్తి అయిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిందన్నారు. నియోజకవర్గాల వారీగా మూడవ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు.

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం

1. ఎన్.శోభ (స్వతంత్ర అభ్యర్థి)

పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం

నామినేషన్లు దాఖలు కాలేదు

నగరి అసెంబ్లీ నియోజకవర్గం

1. వి. సరిత-సమాజ్ వాద్ పార్టీ

గంగాధర నెల్లూరు

1.గాంధీ రత్నవేలు (టిడిపి)

2. కళతూరు ప్రతిభా గాంధీ (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)

చిత్తూరు

1.వి. తేజేష్ (స్వతంత్ర అభ్యర్థి)

పూతలపట్టు

1. అమ్మూరు పురుషోత్తం (సమాజ్ వాద్ పార్టీ)

పలమనేరు

1. సి.ఉమామహేశ్వర్ రెడ్డి (స్వతంత్ర అభ్యర్థి)

2. ఆర్.శోభ-(బహుజన సమాజ్ పార్టీ)

3. శివశంకర్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్)

కుప్పం

నామినేషన్లు దాఖలు కాలేదు

జిల్లా కేంద్రంలోని చిత్తూరు పార్లమెంటుతో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్ లో అన్ని సదుపాయాలను ఎన్నికల అధికారులు కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.

డాక్టర్ థామస్ ప్రచారం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం

బడుగు బలహీనలా అభివృద్ధియే చంద్రన్న ధ్యేయమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శనివారం మండలంలోని కటికపల్లి, పిల్లిగుండ్లపల్లి, మంగుట గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టల్ కరపత్రాలను ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రాజశేఖర్ నాయుడు, వరదరాజులు, సూరి రెడ్డి, మంగుంట చంద్రారెడ్డి, భాస్కర్ నాయుడు, సిద్దయ్య శెట్టి, రావుల లోకేష్, కేఎం.రవిశేఖర్, వేమన నాయుడు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా వ్యాప్తంగా

20 నామినేషన్లు దాఖలు

కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్:

సార్వత్రిక ఎన్నికలు - 2024కు సంబంధించి జిల్లాలో మూడవ రోజు 20 నామినేషన్లు దాఖలైనాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మధ్యాహ్నం 3గంటల వరకు కొనసాగిందన్నారు. నియోజకవర్గాల వారీగా మూడవ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు.

దాఖలైన నామినేషన్ల వివరాలు

తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం

1.వి.సి. నవీన్ గుప్తా వెలగపల్లి (ఇండిపెండెంట్)

2. వి.సి. నవీన్ గుప్తా వెలగపల్లి (భారతీయ జనతా పార్టీ)

3. గుర్రప్ప పెనుమూరు (బహుజన సమాజ్ పార్టీ)

గూడూరు

1.అన్నెం మల్లికార్జున (బహుజన సమాజ్ పార్టీ)

సూళ్ళూరుపేట

1. బురకాల లీలా మోహన్ (ఇండిపెండెంట్)

వెంకటగిరి

ఏ నామినేషన్ లు దాఖలు కాలేదు.

చంద్రగిరి

1. సి. శ్రీ చరణ్ (ఇండిపెండెంట్)

తిరుపతి

1.పి. మురళి (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా)

2. ఎం. నీలకంఠ (జై హిందూస్థాన్)

3.ఆర్. కష్ణ చైతన్య (ఇండిపెండెంట్)

4.పెంచల ప్రసాద్ వసిలి (ఇండిపెండెంట్)

5.కె. భార్గవ్ (ఇండిపెండెంట్)

6.పాపిరెడ్డి గారి సోమశేఖర్ రెడ్డి (ఇండిపెండెంట్)

7.సోడిశెట్టి నరేశ్ (ఇండిపెండెంట్)

8.నెల్లేపల్లి బెనర్జీ (ఇండిపెండెంట్)

9. పి. సాయి ప్రసన్న కుమార్ (ఇండిపెండెంట్)

శ్రీకాళహస్తి

1. తీగల భాస్కర్ (స్వతంత్ర అభ్యర్థి)

2. బియ్యపు మధుసూదన్ రెడ్డి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)

3. బియ్యపు శ్రీవాణి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)

4. పి. రాజేష్ నాయుడు (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ)

సత్యవేడు

1. హెచ్ . హేమలత (తెలుగు దేశం పార్టీ)

జిల్లా కేంద్రంలోని తిరుపతి పార్లమెంటుతో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్‌లో అన్ని సదుపాయాలను సంబంధిత ఎన్నికల అధికారులు కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.

స్వచ్ఛమైన.. సురక్షితమైన చిత్తూరు లక్ష్యం

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్వచ్ఛమైన.. సురక్షితమైన చిత్తూరు లక్ష్యం అని చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. శనివారం బీవీ.రెడ్డి కాలనీలో గురజాల జగన్మోహన్ తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, ముస్లీం మైనారిటీల నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంసి విజయానంద రెడ్డి అక్రమార్కుడని, అతడే ఎన్నికల నామినేషన్ పత్రాలతో పాటు అఫిడవిట్ సమర్పించాడని తెలిపారు. చిత్తూరు ప్రజలు గమనించి అక్రమార్కులకు అవకాశం ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. చిత్తూరు నగరంలో ముస్లీంలను అడ్డుపెట్టుకుని అక్రమ వ్యాపారం చేయిస్తున్నారని మండిపడ్డారు. గురజాల మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కషి చేస్తానని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక ముస్లింలు ప్రార్ధనలు చేసుకునే ఈద్గా నిర్మాణం కోసం ఐదు ఎకరాలు, షాదీ మహల్ నిర్మాణం కోసం మరో 2 ఎకరాల భూమి తన జిజేఎం ట్రస్ట్ ద్వారా కొనుగోలు చేసి అందజేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తామని వెల్లడించారు. నగరంలోని గులింగ్స్ పేట, మిట్టూరు ప్రాంతాలకి చెందిన పలువురు ముస్లీం సోదరులు మాజీ ఎమ్మెల్యే సికెబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే గుడిపాల మండలంలోని వేంగమాంబాపురం గ్రామానికి చెందిన 17 వైసీపీ కుటుంబాలు గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్బా నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగాధరం, టీడీపి అభిమాని వెంకటేష్‌ల ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. గుడిపాల మండలంలో వస్తున్న బెంగళూరు చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే వద్ద టీడీపీ అధికారంలోకి రాగానే ఇండస్ట్రియల్ కారిడర్ నిర్మాణం చేసి ముస్లీం యువతకు 25 శాతం మందికి ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పిస్తానని వాగ్దానం చేసారు. నగరపాలక స్థానిక సంస్థలలో ముస్లింలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల విధుల్లో అధికారులు ఏకపక్ష నిర్ణయాలు వీడాలన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి చిత్తూరు అభ్యర్థి గురజాల జగన్మోహన్

'సమిష్టిగా కలిసి విజయానికి కృషి చేయాలి'

తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పనిచేయాలని చిత్తూరు ఉమ్మడి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, గురజాల జగన్మోహన్‌లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు చాలా కీలకమని, ఓటర్లను చైతన్య పరచి టీడీపీకి ఓట్లు వేయించాలని, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కమిటీల ఏజంట్లు పకడ్బందీగా పోల్ మెనెగ్మెంట్ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో జాగ్రత్తగా సరళిని పరిశీలించి, దొంగఓట్లు వేయాలని వచ్చే వారిని అడ్డుకుని పోలీసులకు అప్పగించాలని చెప్పారు. జిల్లా సమన్వయ కార్యదర్శి మోహన్‌రాజ్, మండలాధ్యక్షుడు శశికర్ బాబు పాల్గొన్నారు.

వారం రోజులుగా ఏటీఎం మూసివేత

- స్పందించని బ్యాంకు సిబ్బంది
- అయోమయంలో వినియోగదారులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం వారం రోజులుగా పనిచేయక లబ్ధిదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. నియోజకవర్గంలో శ్రీ సిటీ అపాచీ, ఎన్నో కంపెనీలు ఉన్నాయి. ఆ కంపెనీల్లో వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారు బ్యాంకుకు వెళ్లి వారి జీతాలు తీసుకోవడానికి సమయం లభించడంలేదు. ఎందుకంటే వారికి ఆదివారం ఒక్క రోజే సెలవు కావడంతో ఏటీఎంను ఆశ్రయిస్తున్నారు. ఈ ప్రాంత ఏటీఎం వారం రోజులుగా పనిచేయకపోవడంతో ఈఎంఐలు, చీటీలు, విద్యార్థులకు ఫీజులు కట్టడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి ఫీజులు కట్టకపోతే కార్పొరేట్ కాలేజీలు, కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వబోమని చెప్పడంతో ఆ తల్లిదండ్రులు ఫీజులు సమయానికి కట్టేందుకు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి అధిక వడ్డీలకు తీసు కుని వారి అవసరాలకు ఆధార పడాల్సి వస్తోంది. మండలంలో 28 పంచాయతీలు ఉండగా 28 పంచాయ తీల వారు ఒక్కో ఇంటికి ఇద్దరు లేక ముగ్గురు పనిచే స్తున్నారు. వాళ్ళు నెల అంతా కష్టపడి జీతం తీసుకునే సమయానికి ఏటీఎంలు పనిచేయక నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేమని స్టేట్ బ్యాంకు అధికారిని ప్రశ్నిస్తే 'ఇదిగో రేపు.. ఎల్లుండి చేస్తాం ...' అని కాలం వెళ్ల దీస్తున్నారు. ఇకనైనా బ్యాంకుకు సంబంధించిన పై అధికారులు స్పందించి ఏటీఎం ఎల్లవేళలా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అసలు ఏటీఎం ఎల్లవేళలా అందుబాటులో ఉండాల్సి వుంది. అలాంటి ఏటీఎం ఎప్పుడు చూసినా మూత వేయడం, ఒకవేళ తెరిసి ఉంటే అది పనిచేయకపోవడం, అది బ్యాంకు సిబ్బంది పొరపాటా? లేక ఉన్నత అధికారుల తప్పిదమా? అని మండల ప్రజలు, కార్మికులు, కర్షకులు ప్రశ్నిస్తున్నారు.

వారం రోజులుగా మూసివేసి వున్న ఎస్‌బిఐ ఏటీఎం

కోట ఎంపిడివోకు రాజీనామాలు సమర్పిస్తున్న వలంటీర్లు

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని కర్లపూడి పంచాయతీలో ఐదుగురు గ్రామ వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శనివారం కోట ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ఎంపిడిఓ శంకరయ్యకు కర్లపూడి గ్రామ వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నామని రాజీనామా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తాము పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో మేము స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న లాయర్లు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి -వెంకటగిరి: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి ఒ అనూష తెలిపారు. శనివారం వెంకటగిరిలోని బొగ్గుల మిట్టలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు శనివారం నిర్వహించారు. చట్టాలకు సంబంధించి ప్రజలకు వివరించారు. మహిళలకు దిశ చట్టం, 498 ఐపీసీ, ఉచితంగా లాయర్‌ను పెట్టి కేసులు వాటి గురించి వివరించారు. ఈ సదస్సులో లాయర్లు రామ్ ప్రసాద్, రాజేష్, అనుపమ, స్వప్న, వెంకటగిరి ఏఎస్ఐ, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించడానికే గులకరాయి డ్రామా: కోనంగి శ్రీరాములు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికే గులకరాయి డ్రామాకు తెరతీసి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన యువకులను బలి చేయడానికి సీఎం జగన్ యత్నించారని తిరుపతి పార్లమెంటు వడ్డెర సాధికార సమితి కన్వీనర్ కోనంగి శ్రీరాములు ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామా ఆడి శీను అనే వ్యక్తిని ఐదేళ్ళ జైలులో ఉంచి హింసించారని, ఇప్పుడు వడ్డెర సామాజిక వర్గానికి చెందిన సతీష్ వేముల దుర్గారావులపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత కుట్రకు తెరదీసిన సీఎం జగన్ కు వడ్డెర సామాజిక వర్గం మొత్తం మేల్కొని ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తమ్మిశెట్టి రమణ, డేరంగుల కుమార్, విజయ్ కుమార్, కోటకొండ నరేష్, బత్తుల బాలాజీ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి-సోమల: పాఠశాలలో చదివే చిన్నారులు గురువులు చెప్పే పాఠ్యాంశాలను మంచి విషయాలను శ్రద్ధగా విని అర్థం చేసుకొని బాగా పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అడుసు పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. శనివారం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సరస్వతీ పూజ చేసి విద్యార్థులకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహించగా వారికి బహుమతులు అందిం చారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఉద్యోగాల పేరుతో మోసం చేసిన దంపతులను అరెస్ట్ చేయాలి'

ప్రజాశక్తి-నాయుడుపేట: ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పి యువకులను మోసం చేసి లక్షలు కాజేసి ఉడాయించిన దంపతులు సుంకర అభినయ రెడ్డి, అద్దంకి జ్యోతిలను వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూపిలి నాగరాజు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాయుడుపేట కేంద్రంగా నివసిస్తూ యువతీయువకులకు మాయ మాటలతో వలలో వేసుకుని శ్రీహరికోటలోని అంతరిక్ష పరిశోధన కేంద్రం (షార్)లో ఉద్యోగాలు ఇప్పిస్తామని 60 లక్షలు రూపాయలు వసూలు చేసి ఉడాయించారన్నారు. నిందితులు సుంకర అభినయ రెడ్డి, అద్దంకి జ్యోతి దంపతులను అరెస్టు చేయాలని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి (ఏడిపిఎస్) డిమాండ్ చేస్తోందన్నారు. నెల్లూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, అనకవోలు, కోట తదితర ప్రాంతాలకు చెందిన యువతి యువకులు వీరి వలలో చిక్కుకొని లక్షల రూపాయలు పోగొట్టుకుని లబోదిబోమంటున్నారన్నారు. ఇదే విషయమై నాయుడుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయుడుపేట పోలీసులు వెంటనే స్పందించి అభినయ రెడ్డి, జ్యోతి దంపతులను అరెస్టు చేసి విచారణ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుకుంటు న్నామన్నారు. ఈ సమావేశంలో పాటు ఏడిపిఎస్ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలి గుణ, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు పసల కస్తూరి బాబు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసగించిన దంపతులు

వైసిపి నేతల ప్రచారం

పజాశక్తి- వెంకటగిరి రూరల్ : వెంకటగిరి మండలంలోని చెలికంపాడు, కుర్జాగుంట పంచాయతీలలో వైసీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలలో గడపగడపకు తిరుగుతూ వెంకటగిరి నియోజక వర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. గతంలో వారి తల్లిదండ్రులు వెంకటగిరి నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశారన్నారు. రామ్‌కుమార్‌రెడ్డిని వెంకటగిరి ఇన్‌ఛార్జిగా నియమించినప్పటి నుండి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ ఈ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఒక్కొక్క సచివాలయానికి రూ.50 లక్షలు ప్రభుత్వం నుండి తెచ్చి ఆయా సచివాలయ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రామ్ కుమార్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సదానంద రెడ్డి, వెంకటరత్నం రాజు, బత్తిన పట్ల హరి రెడ్డి, సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యను అధునాతన టెక్నాలజీతో మార్చుకోవాలి

విద్యార్థులకు సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ అశోక్ రాజు పిలుపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను సాంకేతిక పర అధునాతన టెక్నాలజీతో మార్చుకోవాలని పుత్తూరు సిద్ధార్థ కళాశాల ఛైర్మన్ డాక్టర్ అశోక్ రాజు పేర్కొన్నారు. పుత్తూరు లోని సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్య సంస్థలో కళాశాల ఆడిటోరియంలో శనివారం సిద్ధార్థ కెస్ట్ 2కె 2కె నేషనల్ లెవెల్ టెక్నాలజీ 2024 సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ పరిశోధనతో యువ ఇంజనీర్లు నూతన సాంకేతిక ఆవిష్కరణ చేయడానికి దోహదపడుతుందన్నారు. దేశ సేవ చేయడంలో యువత ఇంజనీర్లు కీలకంగా వ్యవ హరించాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ సుబ్బరాజు మాటా ్లడుతూ సాంకేతిక సదస్సుతో ఆలోచనలకు అవకాశం ఏర్పడు తుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చు కోవడం మేధస్సుకు పదును పెట్టుకోవడమే అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, జనార్దన్ రాజు మాట్లాడుతూ సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , ఎంసీఏ, ఎంబీఏ, ఎక్స్ పవర్ విధానాలు పెంపొందించుకోవచ్చన్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ సరోజ, కో కన్వీనర్ రత్నకాల, వివిధ విభాగాల హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

మాట్లాడుతున్న సిద్ధార్థ కళాశాల ఛైర్మన్ అశోక్‌రాజు

చంద్రగిరిని కాపాడుకుందాం

ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని

ప్రజాశక్తి -రామచంద్రాపురం: పది సంవత్సరాలుగా దుష్టశక్తుల కబంధ హస్తాలలో ఉంచుకుని దోపిడీలకు గురైన చంద్రగిరిని కాపాడుకుందామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో చెరుకూరి పరంధాం ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పులివర్తి నాని

వడ దెబ్బపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

వడదెబ్బపై అవగాహన

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: నారాయణవనం మండలం ఏరికంబట్టు సచివాలయం తిరువాట్యం ఎస్‌టీ కాలనీ మామిడి తోపులో వడదెబ్బపై శనివారం అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, చిన్న పిల్లలు, 60 సంవత్సరాలు పై పడిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అని గ్రామస్తులకి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తేజశ్వరి, లత, కుసుమ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మాజీ ఎంపిపి డిఎన్ ఏలుమలై

మాజీ ఎంపీపీలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాల్టీలో అధికార వైసిపికి భారీ షాక్ తగిలింది. నగరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో శనివారం వైసీపీ బీసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పుత్తూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ డిఎన్ ఏలుమలై(అమ్ములు), డిసిసిబి జిల్లా మాజీ డైరెక్టర్ లక్ష్మీపతి యాదవ్ , బిల్డర్ వెంకటముని టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

మేటి మందలో వైద్య సేవలు

ప్రజాశక్తి-సోమల: దోమల మండలం ఇరికిపెంట పంచాయతీ మేటి మంద గ్రామంలో శనివారం 104 వాహనం ద్వారా ప్రజలకు వైద్య సేవలను వైద్య సిబ్బంది అందించారు. గ్రామంలోని 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలువురికి మందులు మాత్రలను అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రదీప్ మాట్లా డుతూ ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండా లంటే నిత్యం మంచినీరు తాగాలని మండుటెండలో ఎక్కువగా తిరగడం పనులు చేయడం చేయరాదని ఎండ కాస్త తగ్గిన తర్వాత కూలి పనులు చేసుకోవాలని ముఖ్యంగా వడదెబ్బ తగిలినప్పుడు వెంటనే వైద్యున్ని సంప్రదించి సరైన వైద్య సలహాలు సూచనలు తీసుకొని వైద్యం చేయించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు వేసవి సెలవులలో ఎండలో తిరగడం ఆటలు ఆడడం చేయరాదని తల్లిదండ్రుల సలహాలు సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమర్నాథ్ ఏఎన్ఎం మదనిక ఆశా కార్యకర్తలు గుణవతి, నాగరత్న, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

'కావాలి ప్రతి ఓటరూ భాగస్వామ్యం..'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : 'ప్రతి ఓటరూ ఎన్నికల్లో భాగస్వాములై ఓటు హక్కు వినియోగించుకోవాలి..' అని చిన్నారులు ఓటు నినాదం చేశారు. ఓటు హక్కు పై అవగాహన కల్పించడంలో భాగంగా శనివారం నగరంలోని కొంగారెడ్డిపల్లి సిఆర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నగరపాలక స్వీప్ బృందంతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షగిలి షన్మోహన్, ఆర్వో, జేసీ పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో కమిషనర్ డాక్టరు జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక స్వీప్ టీం శనివారం సిఆర్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో కలిసి కొంగారెడ్డిపల్లె పరిధిలోని పలు వీధుల్లో ఓటరు చైతన్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఎథికల్ వోటింగ్ వేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రతి ఓటరూ మే 13వ తేదీ నిర్వహించనున్న ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు 'మా కుటుంబ సభ్యులతో తప్పకుండా ఓటు వేయిస్తాం..!'అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి చిన్నయ్య, ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయులు, స్వీప్ నోడల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ర్యాలీలో నినదించిన చిన్నారులు

స్వీప్ బృందంతో ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

స్టార్టర్‌కు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామ పరిధిలోని పగడాల వారి పల్లె గ్రామంలో తాగునీటి సమ స్యలకు పరిష్కారం లభిం చింది. తాగు నీటి సరఫరా చేసేందుకు బోరు మోటారుకు బిగించిన స్టార్టరు మరమ్మతుకు గురికావడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. పంచాయతీ కార్యదర్శి జయశంకర్, వైసిపి నాయకులు మెకానిక్ బాషా స్పందించి స్టార్టర్‌ను బాగు చేయించి ప్రజలకు తాగునీటిని సరఫరా చేశామని తెలిపారు. దీంతో ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

వడ దెబ్బపై అవగాహన

ప్రజా శక్తి -సదుం : ఎండలు మండుతున్నాయి.. దినసరి కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని హెల్త్ సూపర్వైజర్ నీలకంఠ అన్నారు. శనివారం పొట్టెం వారి పల్లిలో ఆశా వర్కర్ల ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఓ ఆర్ ఎస్ ద్రావణం ఎలా తయారు చేసుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ లీలావతి, దినసరి కూలీలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బైరెడ్డిపల్లిలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అక్కడికి చేరుకొని పాఠశాల ప్రిన్సిపల్ గౌహర్ సుల్తానా ఆధ్వర్యంలో వేసవి దృశ్య విద్యార్థినులకు తగు జాగ్రత్త సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పీహెచ్ఓ అనురాధ. హెల్త్ ఎడిటర్ సావిత్రి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

'శుద్ధ జలం' కోసం ప్రజల నిరీక్షణ

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల శివాలయం ఎదురుగా ఉన్న బోరు మోటారు మరమ్మతుకు గురైంది. బోరు నుండి పైపు వైర్లు, మోటారు తీసి బయటపడేశారు. ఈ బోరు మోటారు నీటినే శుద్ధ జల నీటి తయారీకి ఉపయోగిస్తున్నారు. బోరు మోటారు కాలిపోవడంతో శుద్ధ జలం తయారీకి నీటి కొరత ఏర్పడింది. దీంతో ప్రతి రోజూ ఆర్వో ప్లాంట్ నుండి నీటిని తీసుకువెళ్లే ప్రజలు నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇదే బోరు మోటారు ఇప్పటి వరకు అనేకమార్లు మరమ్మతుకు గురి కావడంతో మళ్లీ బాగు చేయించి, బోరులోకి దించడం, తిరిగి మరమ్మతుకు గురి కావడం యథా తథం గా మారింది. పంచా యతీ అధి కారులు, సర్పంచి స్పందించి నూతన బోరు మోటా రును ఏర్పాటు చేసి ప్రజ లకు ప్రస్తుత వేసవి సమయంలో నీటి కొరత సమస్య లేకుం డా చూడాల్సిన అవ సరం ఎంతైనా ఉంద ని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతుకు గురైన బోరు నుండి తీసివేసిన మోటారు, వైర్లు

డ్రిప్ పైపులు ధ్వంసం

- రైతు కంట కన్నీరు - లక్షల్లో ఆస్తి నష్టం
- పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎవరో దుండగులు కక్షతో లేక ఆకతాయితనంతో చేసిన పనులకు రైతు కంట కన్నీరు వస్తోంది. ఆ దుండగుల పని వల్ల రైతుకు లక్షల్లో నష్టం వాటిల్లింది. విషయం తెలిసి చూసిన వారంతా 'అయ్యో పాపం ఆ రైతుకు అంత నష్టం వాటిల్లిందా? ఇంత పని చేశారా..' అంటూ ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. ఇందుకు సంబంధించి ఆ రైతు ఎస్ఆర్ పురం పోలీసులను ఆశ్రయించారు. రైతు కథనం మేరకు ..ఎస్ఆర్ పురం మండలంలోని వివి పురం పంచాయతీ గంగమ్మ గుడి గ్రామంలోని పేనేని నరసింహులు నాయుడు కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో హెచ్ఎంటిలో లా ఆఫీసర్ గా ఉద్యోగ విరమణ చేశారు. అందరికీ ఆదర్శంగా ఉండాలని తన సొంత పొలంలో ఆరిమాకులపల్లి లెక్క దాఖలు నెంబరు సర్వే నంబర్ 49 లో ఆరు ఎకరాల భూమి ఉన్నాయి. ఇందులో ఆధునికర పద్ధతిలో డ్రిప్ పరికరాలు అమర్చి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. తన వ్యవసాయ పొలం చుట్టూ రాతి కూసాలు ఏడడుగులతో ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఇది ఓర్వలేని దుండగులు గత మూడు పర్యాయలుగా ఈ నెల 9, 13, 19వ తేదీలలో రాత్రి సమయాల్లో సుమారు 70 రాతి కూసాలను విరగగొట్టారు. ఆధునిక డ్రిప్ పైపులను ఇష్టానుసారంగా ధ్వంసం చేశారు. బోరు పైపులను స్టార్టర్ త్రీ ఫేస్ వైర్లను కత్తిరించి ధ్వంసం చేశారు. వీటిని చూసిన రైతు కన్నీరు మున్నీరు అయ్యారు. ఎన్నిసార్లు రైతును ఇబ్బంది పెట్టిన ఓర్చుకున్నారు తప్పు చేసిన వారిలో మార్పు వస్తుందని ఆలోచించాడు చివరికి న్యాయం కోసం పోలీసుల వద్దకు వెళ్లాడు. రైతుకి అన్యాయం చేసిన దుండగులను శిక్షిస్తారా? లేదా వేచి చూడాలని స్థానికులు పేర్కొంటున్నారు.

అగ్ని ప్రమాదానికి గురైన గడ్డివామి మంటలు ఆర్పుతున్న దృశ్యం

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి -వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలంలోని పద్మావతిపురానికి చెందిన మహిళా రైతు తారమ్మ వితంతువు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేసుకుంటూ పాడి పశువుల ద్వారా పాలు విక్రయించి జీవనం కొనసాగించేది. ఇందుకు సంబంధించి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసుకున్న గడ్డివామి ప్రమాదవ శాత్తు దగ్ధమైంది. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.రెండు లక్షల మేర నష్టం వాటిల్లిందని ఆమె తెలిపారు ప్రభుత్వమే తనని ఆదుకో వాలని కోరుతున్నారు.

పదవి నియామక పత్రం అందుకుంటున్న బాబు

ఉత్తమ సేవకు పదవి

ప్రజాశక్తి -వెదురుకుప్పం : చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీలోని జిల్లా ఎస్ సి సెల్ విభాగంలో వెదురుకుప్పం మండలం నుండి గుండికాయల బాబు అందించిన సేవలను గుర్తించి వారికి ఎస్సి విభాగంలో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. వారికి చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

వీరపాండ్య కట్ట బొమ్మన వ్యాపార సంఘంతో నేదురు మల్లి భేటీ

ప్రజాశక్తి -వెంకటగిరి: శ్రీ వీర పాండ్య కట్ట బొమ్మ వ్యాపార సంఘం వారు 16 వార్డులో భలుమూరు వీధిలో శనివారం సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, వెంకటగిరి రాజాసాయి కృష్ణ యచేంద్ర , డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు నుంచి వ్యాపార నిమిత్తం వెంకటగిరికి విచ్చేసి స్థిరపడిన వారి అందరికీ వారు అడిగినట్లే ఓ స్థలం వద్ద వ్యాపారం చేసుకోవడానికి సరైన స్థలం కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. వెంకటగిరి నియోజవర్గానికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని అభ్యర్థించారు. సాయి కృష్ణ యచేంద్ర డాక్టర్ మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే అందరికీ నచ్చిన విధంగా పాలన సాగిస్తారన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదినం

వెదురుకుప్పం: వెదురుకుప్పం టిడిపి కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు శనివారం తెలుగు తమ్ముళ్ల నిర్వహించారు. మండల టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో

వెంకటగిరి: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు వెంకటగిరి టిడిపి కార్యాలయంలో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మి సాయి ప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీరామదాసు గంగాధరం, బీరం రాజేశ్వరరావు, పూలుకులు రాజేశ్వరరావు, తాండవ చంద్రారెడ్డి, చల్ల మల్లికార్జున, గంగరాజు, బిజెపి నాయకులు రమణయ్య, జనసేన నాయకులు తోట కృష్ణయ్య పాల్గొన్నారు.

డిఐ సత్రంలో

దొరవారిసత్రం : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందు దొరవారిసత్రం మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసనాయుడు, మండల నాయకులతో, కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇట్లగుంట రత్నయ్య, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య, మైనార్టీ అధ్యక్షులు ఎస్. కె షబీర్, ఏకొల్లు మాజీ సర్పంచి యాగాని కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మండల నాయకులు కిషోర్ నాయుడు, గోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, రాజేంద్ర నాయుడు, రామయ్య, పరంధామయ్య, సుబ్రహ్మణ్యం, కాలయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పలమనేరు: చంద్రబాబు నాయుడి 74వ జన్మదిన వేడుకలు శనివారం పలమనేరులో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు, నాయకులు కుట్టి, ఖాజా, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, మదన్, చిన్నీ, మాబాషా, అమరనాథ రెడ్డి,రవి, శీను, సుబ్బు, ప్రమీలమ్మ, పర్వీన్, పెద్దపంజాణి మండల అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి పాల్గొన్నారు.

జిడినెల్లూరులో

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల నెల్లేపల్లి మిట్టలో టిడిపి మండల అధ్యక్షుడు స్వామిదాస్, జిల్లాయాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్, సతీమణి శాంతి రెడ్డి పాల్గొని కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరాజుల నాయుడు, జయరామ్ రెడ్డి, తుకారం రెడ్డి, మాధవయాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాసులు, మైకేల్, మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: చంద్రబాబు విజనరీ లీడర్ అని ఉమ్మడి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుమళ్ల ప్రసాదరావు, గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, కాజురు బాలాజీలు పేర్కొన్నారు. శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నేతలు రావిళ్ళ మాధవ నాయుడు, వైవీ రాజేశ్వరి, సీఎంటి త్యాగరాజన్, రాజశేఖర్ నాయుడు, వెంకటేష్ యాదవ్, సత్రి, రాణి, వరలక్ష్మి, వంశీప్రియ, ప్రియ, దుర్గ, టిడిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గంగవరం: చంద్రబాబు నాయుడి 74వ జన్మదిన వేడుకలు శనివారం పలమనేరులో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు బాబు, నాయకులు కుట్టి, ఖాజా, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, మదన్, చిన్నీ, మాబాషా, అమరనాథ రెడ్డి,రవి, శీను, సుబ్బు, ప్రమీలమ్మ, పర్వీన్ మరియు పెద్దపంజాణి మండల అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: చంద్రబాబు నాయుడు74వ జన్మదిన వేడుకలను మండలం లోని కటిక పల్లి గ్రామ పంచాయతీ కటిక పల్లి గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మధ్య గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ వరదరాజులు, బలగాల బాబు నాయుడు కలసి నాయకుల కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు కే యం రవి శేఖర్ రావుల లోకేష్ బాలాజీ నాయుడు సూరి రెడ్డి, కుమార్ హేమాద్రి యాదవ్ గుండయ్య మాధవ నాయుడు చంద్రబాబు చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నగిరి నియోజవర్గం నింద్ర మండలంలో శ్రీరామపురం, కావనూరు, కొప్పెడు, ఐఆర్ కండ్రిగ, ఎంఎస్‌వి పురం, ఎలగటూరు, కీలంపాకం, చవరంబాకం ఆరూరు గ్రామ పంచాయతీలలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ, కేంద్రంలో బిజెపి వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని, జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన పోవాలన్నా కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలని కోరారు. పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు, ఉదయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, కైలాసం, పరందామన్, పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఢిల్లీ, జనరల్ సెక్రటరీలు పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి మార్గదర్శి చంద్రబాబు..

ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అభివృద్ధి మార్గదర్శి టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎన్‌డిఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను చిత్తూరులోని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రసాదరావుతోపాటు తన కుమారుడు, రాధేయ్ కన్స్ట్రక్షన్ అధినేత రాధేయ్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్.రాజన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, కాజురు బాలాజీ, నేతలు రావిళ్ళ మాధవ నాయుడు, వైవీ రాజేశ్వరి, సీఎంటి త్యాగరాజన్, రాజశేఖర్ నాయుడు, వెంకటేష్ యాదవ్, సబ్రి, రాణి, వరలక్ష్మి, వంశీప్రియ, ప్రియ, దుర్గ, టిడిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. ఏపీ రాజకీయాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు చెరగని ముద్ర వేశారని అన్నారు. చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకొని తాము కూడా ప్రజాసేవకు అంకితమవుతామన్నారు. యువనేత రాధేయ్ కన్స్ట్రక్షన్ అధినేత రాధేయ్ మాట్లాడుతూ ఆధునిక యువతకు నారా చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడమే ధ్యేయంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాశక్తి- పలమనేరు

పలమనేరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 18వ తేదీన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నామినేషన్ల సందర్భంగా జరిగిన ర్యాలీలో ఎన్నికల కమిషన్ వారి నియమ నిబంధనలను ఉల్లంఘించి విచ్చలివిడిగా బాణాసంచాను కాల్చిన ప్రజానీకానికి ఇబ్బంది కలిగించిన ముగ్గురు వ్యక్తులపై పలమనేరు పోలీసులు కేసు నమోదు చేసినట్లు పలమనేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోజ్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున అందరూ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల కమిషన్ వారి నియమ నిబంధనలకు లోబడి నడుచుకోవల్సిందిగా కోరారు.

నామినేషన్ల హోరు... అభ్యర్థుల్లో జోరు...

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

2024 సాధారణ ఎన్నికల మొదటి ఘటం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కావడంతో ప్రచార హోరు ఊపందుకుంది. ఆయా పార్టీల అభ్యర్థుల్లో మరింత జోరు అందుకుంది. ఈనెల 18వ తేదీ నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో జిల్లా వ్యాప్తంగా 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి గాను తొలిరోజే 15నామినేషన్లు దాఖలాలు అయ్యాయి. అనంతరం ఆయా అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచారంపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పలు రకాల గుసగుసలాడుకోవడం గమనార్హం.

మార్చి 16 దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో బాగంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కూడా నోటిఫికేషన్ ఇచ్చింది. అందులో ఆంధ్రప్రదేశ్ ఒకటి. అప్పటి నుంచి జిల్లాలో ఎన్నికల వాతావరణం జోరందుకుంది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడురు ఉన్నాయి. తిరుపతి పార్లమెంట్ పరిధిలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లురుపేట, గూడురు, వెంకటగిరి, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోకి, నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి తిరుపతి పార్లమెంట్ సెగ్మెంట్‌లోకి వస్తాయి.

దీంతో అప్పటి నుంచి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆశావహులు ఆయా పార్టీల కార్యాలయాల చుట్టూ క్యూ కట్టారు. కొంత మందికి టిక్కెట్ దక్కాయి. కొంత మందికి దక్కలేదు. ప్రధానంగా అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్షంలో టిక్కెట్ల కుంపటి రాజుకుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏకంగా ముగ్గురు సిట్టింగ్ ఎంఎల్‌ఏలు పార్టీ మారీ ప్రతిపక్షం పక్షనా చేరి టిక్కెట్ తెచ్చుకున్నారు. మొదటి నుంచి టిక్కెట్ ఆశిస్తున్న వారి అసంతృప్తికి లోనయ్యారు. ఆయా పార్టీల పెద్దలు వారిని వారించి, ఓదార్చి, బుజ్జగించి, బెదిరించి ఎలాగోలా దారిలోకి తెచ్చుకున్నారు. నెల రోజులకు పైగా ఈ తంతు సాగింది. ఎట్టికేలకు నామినేషన్ల ప్రక్రియ గురువారం (18వ తేదీ) నుంచి ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ సెగ్మెంట్లకు మొదటి రోజే 15 నామినేషన్లు అందాయి. అందులో ప్రధాన పార్టీలకు చెందిన వారు కూడా ఉన్నారు. గురువారం నుంచి 23 రోజుల పాటు ఎన్నికల ప్రచారం ఉంటోంది. దీంతో అభ్యర్థులు ప్రజాబాటపట్టారు. ప్రచారంలో పాల్గొనేందుకు కార్యకర్తలు, అభిమానులతో పాటు ప్రజలను కూడా రప్పించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. బూర్జువ పార్టీలన్ని డబ్బు పంపిణీ చేసి ప్రచారానికి జనాలను తోలుతున్నారనడం జగమెరిగిన సత్యం. ఒక కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులతో వాడవాడలా ప్రచారాన్ని ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ముమ్మరంగా నిర్వహిస్తోంది. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి నుంచి అభినయ్‌రెడ్డి, టిడిపి కూటమి నుంచి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఇండియా కూటమి నుంచి సిపిఐ అభ్యర్థి పి.మురళీలు ప్రధాన అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు. ఇప్పటి వరకు ఆయా పార్టీల్లోని అసంతృప్తి నాయకులకు ఎరవేసి, తమవైపుకు తిప్పుకోవడానికి పథకాలు వేసిన ప్రధాన పార్టీలు ఇప్పుడు, ప్రజల మనసు దోచుకునేందుకు మోసపు వాగ్దానాలు, అసత్యపు మాటలు, అరిచేతిలో వైకుంఠాన్ని చూపించేందుకు పూనుకున్నారు. ఎవ్వరు ఎన్ని కథలు చెప్పిన, ఎంత ఊకదంపుడు ప్రసంగాలు చేసిన పట్టించుకోకుండా ప్రజల తమ తెలివితే అభ్యర్థులను బురిడి కొట్టించేందుకు ఎదురుచూస్తున్నారు. రాబోవు రోజుల్లో మరింత రాజకీయ వేడి, ఎన్నికల హంగామా కనిపిస్తుందనడంలో సందేహం లేదు. రాజకీయ పార్టీలు మరెన్ని చిత్రవిచిత్రాల్లో ప్రజల్లోకి వస్తుందో వేచి చూద్దాం.

అన్ని వర్గాలకూ ప్రాధాన్యత

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ స్పష్టం చేశారు. శనివారం ఆయన జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ కార్యవర్గ ప్రతినిధులతో కలిసి మీడియాతో మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగాన్ని పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇది వరకే ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నియామకాన్ని పూర్తి చేశామని, మిగిలిన జిల్లా, మండల చిత్తూరు నగర కార్యవర్గాలను నియమిస్తున్నట్లు వెల్లడించారు. కొత్తగా నియమింపబడ్డ సంబంధిత కార్యవర్గ ప్రతినిధులు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. మూడు సంవత్సరాలపాటు పదవీకాలం గల ఆయా కార్యవర్గ ప్రతినిధుల పనితీరును బట్టి రానున్న రోజుల్లో వారిని కొనసాగించడం, పదోన్నతులను కల్పించడం ఉంటుందన్నారు. మిగిలిన ఆయా జిల్లా, మండల, చిత్తూరు నగర కార్యవర్గ ప్రతినిధుల నియామకాన్ని త్వరలోనే చేపడుతామని ఆయన తెలిపారు. అనంతరం ఆయా కార్యవర్గ ప్రతినిధులకు నియామక పత్రాలను అందజేశారు. కాగా ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాణిపాకం ధనలక్ష్మి, ఏపీసీసీ డెలిగేట్ ఏపీ పరదేశి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

ఓపెన్ యూనివర్సిటీ

పరీక్ష ఫీజు గడువు పెంపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలకు ఫీజు చెల్లించుట గడువు వచ్చే నెల ఆరవ తేదీ వరకు పొడిగించినట్లు కోఆర్డినేటర్ మీరా సాహెబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బిఏ బీకాం బీఎస్సీ డిగ్రీ ఫస్ట్ ఇయర్ 2018- 2023 బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థులకు ఫస్ట్ సెమిస్టర్ పరీక్షల కొరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించుట యూనివర్సిటీ అధికారులు వచ్చే నెల 6వ తేదీ వరకు గడవు పొడిగించారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు ఇతర వివరాల కోసం 95736 07925 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

అనుమతులు లేని ప్రచార వాహనాలను సీజ్ చేయండి

ఆర్ఓ పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేయడం జరుగుతుందని 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశంలో డిఎస్పీ, లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్ రాజగోపాల్ రెడ్డితో కలసి 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎఫ్ఎస్‌టి, వివిటి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, ఎంసిసి, ఎక్సపెండెచర్, రూట్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు, మాన్‌పవర్ మేనేజ్మెంట్ టిమ్స్ నిర్వహించవలసిన విధులపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్స్ తనిఖీ సమయం నగదు, వెండి, బంగారం, వివిధ రకాల ఆర్టికల్స్, మద్యంకు సంబంధించిన పూర్తి వివరాలను అదేరోజు ఈసిఎంఎస్ సీజర్ యాప్‌లో ఆప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అన్ని టీములు తహశీల్దార్ కార్యాలయం నుండి రేట్‌చార్ట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో యంసిసి, ఎక్సపెండెచర్ టిమ్స్ బాధ్యత చాలా ముఖ్యమైనదని అన్నారు. గత నెల 16న ఎన్నికల కమిషనర్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ఆములలో ఉందని రాజకీయ పార్టీలకు ఇచ్చిన వాహనాలకు అనుమతి కాపీని సంబందించిన వాహనంపై అతికించాలన్నారు. ప్రతి ప్రచారాల వాహనాలను పరిశీలించి అనుమతులు లేని వాహనాలను వెంటనే సీజ్ చేయాలని, రాజకీయ పార్టీలు ప్రచార సమయంలో బాణాసంచాలు కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా బాణాసంచాలు కాల్చితే వారిపై కేసు నమోదు చేయాలన్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థి వారి ఇంటి నుండి బయలుదేరినప్పటి నుంచి ప్రతి పైసా ఖర్చు అభ్యర్థి ఖాతాకు జమ చేయాలన్నారు. టిమ్స్ విధుల నిర్వహణలో ఎలాంటి రాజీ పడకుండా జాగ్రత్తగా విదులు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా రాజీపడిన విషయం ఆర్ఓ దష్టికి వస్తే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి అంతర్ రాష్ట్రల సరిహద్దులో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో పోలీసు శాఖ ద్వారా 18 పోలీసు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం, ముందస్తు సమాచారం ఉన్న అనుమానం కలిగిన, వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె. అరుణ, చిత్తూరు, గుడిపాల మండలాల తహశీల్దార్లు శ్రీనివాసులు రెడ్డి, విజయలక్ష్మి, ఎంపీడీవోలు సుధాకర్ రెడ్డి, రాజా శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.